
*TELUGU - "Who will deliver me?"*

# నన్నెవడు విడిపించును?

నేను ఒకనాటి ఆదివారమందు బసోటాలాండ్ పట్టణము లోని పల్లెటూరియందు ఆశ్చర్యకరమైన సువార్తను ప్రకటించుచుంటిని. ఒక గొప్ప సమూహాము త్వరలో కూడెను. వారిలో ముఖ్యనాయకుడు ఆయనభార్య దేవుని వాక్యము వినుచుండెను. జీవముగల దేవుని వాక్యము రెండంచులుగల ఖడ్గము లాటిదిగ వినుచుండిన జనుల హృదయాంతరంగములోనికి దూరెను?

నన్నెవడు విడిపించును ?



నేను బోధించుచుండగా వారి నాయకుడు ఆయన భార్య (రాణి) యేడ్వ నారంభించిరి. ఆమె కన్నీళ్లు దారలుగా చెంపలమీదుగా పారగా "నన్నెవరు విడిపింతురు" అని ఆమె అరచెను దయచేసి నాకు సహాయము నా హృదయము బాధపడుచున్నది. నేను దౌర్భాగ్యగాలను నాకు యెవరు సహాయము చేయగలరు? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును? నేనేమి చేయవలెను? మీరందరు నన్ను యెరుగుదురు. నేను మీ నాయకుని భార్యను; రాణిని. అదిగాక నే ప్రార్థించు స్త్రీలలో నొకతెను అని యిట్లు ఆమె చెప్పెను.

"పాపము చేయువాడు అపవాది సంబంధి"–1 యోహా. 3:8

నేను ఇరువది యేండ్ల పర్యంతము గుడికి వెళ్లుచునే యుంటిని, ఇవన్నియు నాకేమియు సహాయము చేయలేదు. అవి పాపమునుండి నన్ను విడిపింపలేదు. పాపము నన్ను బంధించెను. నేను నరహంతకుడను త్రాగుబోతును, నాచేతులు క్రూరమైనవి, అపవిత్రమైనవి– ఎందుకనగా నాచేతులు మధుపానమును చేసినవి. పాపము భయంకరమైనది. త్రాగుబోతుతనము నాచేతులను కాళ్లను బంధించెను. నేను నరకలోక ఖైదీని!

ఆమె మరల యెలుగెత్తి యేడ్చి కూర్చుండి యిట్లు బిగ్గరగా అరచెను: నాకు సహాయము చేయండి! నన్నెవరు విడిపింతురు? నన్ను పాపబంధకముల

నుండి యెవరు విడిపింతురు? నేను దేవుని ప్రేమించు చున్నాను. అయితే పాపము నన్నేలు చున్నది. పాపము నన్ను నరకమునకు లాగుచున్నది. నేను నా ప్రథమ కుమారుని చంపుకొంటిని. నేను తప్పతాగి నాచిన్న కుమారుని వీపుమీద మోయుచు, క్రిందపడి పొర్లగా నాకుమారుడు తల పగిలి మరణించెను. దయచేసి నాకు సహాయము చేయండి; ఇట్టి మరణమునుండి నన్ను తప్పించండి. ఇతర మతాలవలన నాకు లాభము కలుగలేదు. మతము నాకేమియు సహాయము చేయలేదు. ఎవరు నాకు సహాయము చేయుగలరు? ఎవరునన్ను విడిపింపగలరు?

నేనిట్లు ప్రత్యుత్తరమిస్తిని "నీకు సమాధానము కలుగునుగాక. అధైర్యపడకుము దేవుని పరిశుద్ధ గ్రంథమందలి పరిశుద్ధ వాక్యం నీహృదయాంతరంగ తృష్ణను తీర్చును. రోమ 7:15-25 లో పాపము యెట్లుయేలు చున్నదో జూపబడి యున్నది. అయితే పాపమునుండి విడుదలచేయువారిని గూర్చి కూడ చెప్పబడి యున్నది".

నాలో అనగా నాశరీరములో యేమంచితనము లేదని నాకు తెలియును; నేను మంచితనము గలిగియుండ గోరుచున్నాను.అయితే అట్లుండుటకు నాకు శక్తి చాలదు. నేను అనుకున్న మంచితనమును చేయలేకపోవు చున్నాను, నేను వద్దనుకున్న చెడుగునే చేయుచున్నాను. నాలోని పాపమే యెల్లప్పుడు చెడుగునే చేయుటకు బలవంత పెట్టుచున్నది. నేను చేయదలచిన మంచిని చేయలేక పోవుచున్నాను. దేవుని చట్టమునందు హర్షించు చున్నాను; అది నా అంతర్య పురుషునిలో నున్నది. అయితే మరొక చట్టము నా అవయములలో నున్నది. అది అంతర్య మనసులోని చట్టమునకు విరోధముగా పోరాడి, పాపచట్టమునకు లోపర్చు చున్నది. ఎప్పుడో ఒకప్పుడు ఎవరికో ఒకరికి ఇట్టి హృదయ వేదన గలుగుచున్నది: "అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనైన శరీరము నుండి నన్నెవడు విడిపించును".

ఇట్లు మనము మొరబెట్టినచో దేవుడు ప్రత్యుత్తరమిచ్చి, విడిపించును.

ప్రత్యుత్తరము


"మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను"-రోమ, 7:25.

"కుమారుడు మిమ్మును స్వతంత్రులుగా చేసినయెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు" యోహా. 8:36.

మన ప్రశ్నలన్నిటికి యేసేజవాబు, నీ ప్రశ్నకు జవాబు: "మరి ఎవని వలనను రక్షణ గలుగదు; ఈనామముననే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశముక్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణ పొందలేము"అపొ. 4:12. యేసు మాత్రమే మనలను మన పాపములనుండి రక్షింపగలడు. ఆయన సిలువపైన కార్చిన రక్తమే మన సమస్త పాపములను కడిగివేయగలదు. ఏ డాక్టరుగాని, ఏ మందుగాని, ఏ మంత్రకాడుగాని, ఏబోధకుడుగాని, ఏ పూజారిగాని, ఏ మానవుడు

గాని, ఏ సంఘముగాని పాపమునుండి రక్షింపజాలరు. యేసే లోకపాపమును మోసికొనుపోవు దేవుని గొఱ్ఱెపిల్ల: యెష. 42.6:7లో చెప్పబడిన పనిని చేయుటకే యేసు వచ్చెను. "గుడ్డివారికి కన్నులు తెరచుటకును, బంధింపబడిన వారిని చెరసాలనుండి వెలుపలికి తెచ్చుటకును, చీకటిలో నివసించువారిని బందీగృహమునుండి వెలుపలికి తెచ్చుటకును". యేసు యిట్లు చెప్పెను. "పాపముచేయు ప్రతివాడును పాపమునకు దాసుడు కుమారుడు మిమ్మును స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు" యోహా. 8:34-36. స్వతంత్రులనుగాజేయు సత్యము యేసు దేవుని కుమారుడైన యేసు తన శరీరమందు మన పాపములను సిలువకు మోసికొని పోయెను. నీ పాపములు సిలువకు మేకులతో కొట్టబడెను. "నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను. మన వ్యసనములను భరించెను. అయినను మొత్తబడినవానిగాను శ్రమనొందిన వానిగాను మనమతనిని ఎంచితిమి, మన యతిక్రమములను బట్టి నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది."—యెష.53:3-7.

యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.




కుమారుడు (యేసు) మిమ్మును స్వతంత్రులనుగా చేసిన యెడల మీరు నిజముగా స్వతంత్రులై యుందురు.

బరబ్బా పెద్దదొంగ, నరహంతకుడు; మరణ శిక్ష విధింపబడిన వాడు, ఇతడు సిలువ వేయబడవలసియుండె, ఇతనికి బదులుగా క్రీస్తు సిలువ వేయబడెను. దేవుని కుమారుడైన యేసు బరబ్బాకు బదులుగాను, నీకు బదులుగాను, నాకు బదులుగాను సిలువ వేయబడెను. నరహంతకుడు విడిపింపబడెను. ఎందుకు? అతనికి బదులుగా మరొకరు మరణించిరి. నీవు, నేను ఆ బరబ్బాలము.

పాపమునకు వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము యేసుక్రీస్తు ద్వారా నిత్యజీవము. నీవు విశ్వాసముతో క్రీస్తు సిలువను జూచిన యెడల నీకుబదులుగా యేసు నీపాప భారమును భరించి సిలువ వేయబడెనని గ్రహింపగలవు. నీవు ఎల్లకాలము జీవించుటకై నీకు

బదులుగా యేసు సిలువపైని మరణించెను. నీపాప విమోచనకై క్రీస్తు తన రక్తమును కార్చెను. దేవుడు లోకమును యెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాస ముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.

ఆ నాయకుని భార్య యీమాటలు విన్న పిదప తనకొరకు సిలువపైని రక్తము కార్చి మరణించిన క్రీస్తునందు సంపూర్ణముగా విశ్వాస ముంచెను. తనపాప హృదయమును ప్రభువునకప్పగించెను. దేవుడు ఆమెకు నూతన హృదయము ననుగ్రహించి పరిశుద్ధాత్మతో నింపెను. ఆయన ఆమె పాపములను క్షమించుట మాత్రమేగాక పాప బలమునుండి విడిపించెను. అప్పటినుండి అనేక సంవత్సరములవరకు విజయకరమైన క్రైస్తవ జీవితములో పెంపారుచుండెను. ఆమెగారు మధుపానము నేరూపములో నైనను, పొగాకును ఏరూపములో నైనను సేవింపక సంపూర్ణముగా విసర్జించెను. ఆమె జీవితము పవిత్రము. 2కొరి 5:17లోని వాక్యము ఈమె యెడల నెరవేరినది. కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో సమస్తము క్రొత్తవాయెను.

ప్రియ పాఠకులారా మీరు కూడ క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా పాపము నుండి విడుదల పొందవచ్చును. యేసు చెప్పిన దేమనగా ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైన వారలారా మీరందరు నాయొద్దకురండి నేను మీకు విశ్రాంతి నిత్తును. నీవు ఉన్న పాటున, నీవు ఉన్నచోటనే క్రీస్తు యొద్దకు రమ్ము నీ పాపములను, నీ కష్టములను ఆయనకు చెప్పుకొనుము. నీవు విరిగి నలిగిన హృదయముతోను విశ్వాసముతోను ఆయన యొద్దకు వచ్చిన యెడల నిన్ను త్రోసివేయడు. నీవు పురాతన సంఘ సభ్యుడవైనను పాప బంధకములలో నుండి యుందువు. యేసు యొద్దకు రమ్ము నీకు పాపమునుండి స్వాతంత్రిత కలుగును. కుష్ఠరోగులను, గుడ్డివారిని బాగుచేసినట్లు నీపాప రోగమును తీసివేయును. యేసు నిన్న నేడు నిరంతరము ఒకేరీతిగా నున్నాడు. ఆయన విరిగిన నలిగినవారి స్వస్థపరచును. చెరలోనున్న వారిని విడిపించును ఆయన పాపములన్నిటిని క్షమించి మన రోగము లన్నింటిని కుదుర్చును కీర్త. 103:3. నీ హృదయమును యేసునకప్పగించిన పిదప నీకు విడుదల కలిగించిన క్రీస్తును గూర్చి యితరులకు చెప్పుము.

మేముకూడ మీ యొద్దనుండి వినగోరుచున్నాము.

E-MAIL: info@angp.co.za *J.R. Gschwend.*

**ALL NATIONS GOSPEL PUBLISHERS**
**P.O. Box 2191, PRETORIA, 0001, R.S.A.**
(A Gospel Literature Mission financed by donations)
(Reg. No. 1961/001798/08)